teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 64 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 8 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## భారత్‌లో పర్యటించనున్న రష్యా అధ్యక్షుడు

భారత భద్రతా సలహాదారు విషయం వెల్లడి



02



### హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు

నమోదైన కేసును కొట్టేయాలంటూ పిటిషన్

బహిరంగ సభ నిర్వహించారంటూ రేవంత్‌పై ఫిర్యాదు

.. వివరాలు 2లో



### ఈ నెల 8న బీసీ గర్జన సభ 14కు వాయిదా

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస రావు వెల్లడి

భారీ వర్షాల నేపథ్యంలో సభను వాయిదా నిర్ణయం

బీసీ గర్జన సభకు 14కు వాయిదా వేస్తున్నట్లుగా బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస రావు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో సభను వాయిదా వేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

.. వివరాలు 2లో



# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

## ఎటు చూసినా చెరువులను తలపిస్తున్న రోడ్లు

## మరో వైపు ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల తీవ్ర ఇక్కట్లు



గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలోని రోడ్లు ఎటు చూసినా చెరువులను తలపిస్తున్నాయి. ఒక వైపు భారీ వర్షం మరో వైపు ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కిలో మీటర్ల మేర రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఐటీ కారిడార్లో వేలాది వాహనాలు రోడ్లపై నత్తలాగా కదులుతున్నాయి.

### భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్లు అన్ని విభాగాలతో పరిస్థితిని సమీక్షించాలి

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు

02



## ఎంత పాపం చేశావ్ రేవంత్

నిన్నటిదాకా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట

ఇప్పుడు మహాలక్ష్మి పేరిట మభ్యపెట్టడం

అక్కచెల్లెళ్ళు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేస్తున్నావ్

ఇంతకన్నా దుర్మార్గం మరొకటి ఉంటాదా అంటూ పోస్ట్

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

సోషల్ మీడియా వేదికగా కేటీర్ సంచలన ట్వీట్




హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఇంట్రెస్టింగ్ ట్వీట్ పెట్టారు. ఎంత పాపం చేశావ్ రేవంత్

మిగతా 2 లో

## ఆర్టీసీలో ఉద్యోగాలు పేరుతో మోసం చేస్తున్నారు

ఎక్స్ వేదికగా ఉద్యోగార్థులను వీసీ సజ్జనార్ అలర్ట్



హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని నమ్మొద్దని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఎక్స్ వేదికగా ఉద్యోగార్థులను అలర్ట్ చేస్తూ ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులోనే

మిగతా 2 లో

## ముస్లింలకు 10శాతం తీసేస్తే...

బీసీల రిజర్వేషన్లపై బాధ్యత తీసుకుంటా

స్వయంగా రాష్ట్రపతి, ప్రధానిలతో మాట్లాడుతా

బీసీల 42 శాతం రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి సంచలన వాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు తీసేస్తేనే తాను తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బాధ్యత తీసుకుంటానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో మీడియాతో

మిగతా 2 లో



## నాలుగో రోజు కొనసాగుతున్న ఫిల్మ్ కార్మికుల బంద్

వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరుపుతున్న చర్చలు

ఈ నేపథ్యంలో నిలిచిపోయిన షూటింగ్‌లు

హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): తెలుగు సినిమా ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇచ్చిన బంద్ పిలుపుతో ఎక్కడి షూటింగ్‌లు అక్కడ నిలిచిపోయిన

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్

తాజాగా బండి సంజయ్‌ను విచారించనున్న సిట్

హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన


మిగతా 2 లో



## భారత్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ డొనాల్డ్ ట్రంప్

రష్యాలో ఆయిల్ దిగుమతులపై వ్యతిరేకించిన ట్రంప్


భారత్ ఎగుమతులపై 50 శాతం టారిఫ్‌లను పెంపు



02

## కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో మంత్రి సీతక్క భేటీ

ములుగు జిల్లా పర్యాటక అభివృద్ధిపై వివరణ ఇచ్చిన సీతక్క



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రులు ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం కేంద్ర సాంస్కృతిక

మిగతా 2 లో

## రైతన్నకు, నేతన్నకు ప్రాతినిధ్య అవకాశం అదృష్టం

సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు



హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే

మిగతా 2 లో

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం



హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలోని రోడ్లు ఎటు చూసినా చెరువులను తలపిస్తున్నాయి. ఒక వైపు భారీ వర్షం మరో వైపు ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కిలో మీటర్ల మేర రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఐటీ కారిడార్లో వేలాది వాహనాలు రోడ్లపై నత్తలాగా కదులుతున్నాయి. అయితే రోడ్లపై ఈ ట్రాఫిక్ ను తప్పించుకోడానికి నగర వాసులు మెట్రో రైలు ప్రయాణాన్ని ఆశ్రయించారు. దీంతో ఒక్కసారిగా హైదరాబాద్ మెట్రో రైళ్లలో సాధారణం కంటే భారీ రద్దీ ఏర్పడింది. అన్ని మార్గాల్లో మెట్రోలు కిక్కిరిసి ప్రయాణించాయి. అధిక రద్దీ రూట్లలో అదనపు మెట్రో రైళ్లను నడుపుతోంది సంస్థ.

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**
**కలెక్టర్లు అన్ని విభాగాలతో పరిస్థితిని సమీక్షించాలి**
**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని అదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ సిటీలో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## భారత్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ డొనాల్డ్ ట్రంప్



న్యూ ఢిల్లీ, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాడు. రష్యాలో భారత్ ఆయిల్ దిగుమతులను కొనసాగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ట్రంప్ భారత్ ఎగుమతులపై 50 శాతం టారిఫ్‌లను పెంచాడు. ఈ నిర్ణయం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వ్యవసాయ సంబంధించిన వస్తువుల పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్ వార్ పై అప్రమత్తం అయిన కేంద్రం నేడు కేబినెట్ సమావేశం ఏర్పాటుకు సిద్ధం అయింది. ఈ మేరకు కేబినెట్ మంత్రులకు సమాచారం అందించారు. ఈ కేబినెట్ మీటింగ్‌లో అమెరికా సుంకాలపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ట్రంప్ బెదిరింపులపై భారత ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఉదయం స్పందించారు. ఎం ఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ ట్రంప్ విధించిన సుంకాలపై పరోక్షంగా స్పందిస్తూ దేశ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పుడూ రాజీ పడేది లేదని ప్రధానమంత్రి మోడీ స్పష్టం చేశారు. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పుకొచ్చారు.

## నాలుగో రోజు కొనసాగుతున్న ఫిల్మ్ కార్మికుల బంద్

మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. ఫిల్మ్ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంచాలనే డిమాండ్‌తో నాలుగో రోజు బంద్ కొనసాగుతుండగా వివిధ సంఘాలు చర్చలు జరుపుతున్నాయి. ఈ క్రమంలో నాలుగో రోజు హైదరాబాద్ వేదికగా జరిగిన చిన్న నిర్మాతల సమావేశం ముగిసింది. వారి సమావేశంలో చిన్న నిర్మాతలు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ సినీ కార్మికుల వేతనాలు 30 శాతం పెంచితే ఆ నిర్ణయం చిన్న సినిమాలకు వర్తించకూడదని అన్నారు. ఇప్పటికే చిన్న నిర్మాతలు మార్కెట్ లేక ఇబ్బంది పడుతున్నారని, ఏడాదికి ఎక్కువ సినిమాలు చేసేది వాళ్లేనని సి.కల్యాణ్ చెప్పుకొచ్చాడు. పెద్ద నిర్మాతల నిర్ణయాలను మాపై రుద్దొద్దని రెండు రోజుల్లో సమస్య సమసిపోతుందని ఆశిస్తున్నానని, కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరవద్దని సి.కల్యాణ్ సూచించారు. అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న ఫిల్మ్ చాంబర్ నుంచే సంప్రదింపులు జరపాలని, ఇండస్ట్రీకి అంతా మంచి జరగాలని చదలవాడ శ్రీనివాసరావు కోరారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో చిన్న నిర్మాతల పరిస్థితి బాగోలేదని, నిర్మాతలు, కార్మికులు కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని, అందరం కలిసి ఒక కుటుంబంగా కలిసి పని చేద్దామని ఈ సందర్భంగా చదలవాడ పిలుపునిచ్చాడు.

## రైతన్నకు, నేతన్నకు ప్రాతినిధ్య అవకాశం అదృష్టం

మొదటి పేజీ తరువాయి

అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో గురువారం చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ ను మంత్రి ప్రారంభించారు. గురువారం నుంచి ఆగస్టు 17 వరకు ఈ చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ కొనసాగనుంది. ఈ సందర్భంగా చేనేత స్టాళ్లను, చేనేత ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లోని వస్త్రాలను మంత్రి పరిశీలించి అభినందించారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను మంత్రి పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ అథెంటిక్ వీవ్స్ లోగో, త్రిలింగా చీరను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వ వైభవం తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి రూ.5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చిలో ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేశామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ విచారణపై గురువారం కేంద్ర హోం శాఖ అధికారులు ఆయనతో భేటీ అయ్యారు. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.


## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో మంత్రి సీతక్క భేటీ

మొదటి పేజీ తరువాయి



పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. ములుగు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను కేంద్ర మంత్రికి సీతక్క వివరించారు. ములుగు జిల్లాలో పర్యటక అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించాలని వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మేడారం మాస్టర్ ప్లాన్ పనుల కోసం రూ.25 కోట్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క కేంద్ర మంత్రిని కోరారు. అలాగే మంగపేట మండలం మల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించారని కేంద్ర మంత్రి షేకావత్‌కు సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## భారత్‌లో పర్యటించనున్న రష్యా అధ్యక్షుడు



న్యూ ఢిల్లీ, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రస్తుతం రష్యా టూర్‌లో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే పుతిన్ పర్యటన తేదీలు ఖరారు చేయనున్నట్టు తెలిపారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో దోవల్ గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం పుతిన్ పర్యటనపై ప్రకటన చేశారు. పుతిన్ సందర్శన పట్ల భారత్ ఉత్సాహంగా ఉందన్నారు. రెండు దేశాలు బలమైన స్నేహపూర్వక సంబంధాలతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తున్నట్టు చెప్పారు. కాగా, చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ రష్యాకు నిధులు సమకూరుస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంతోనే 50 శాతం సుంకాలు విధించారు. ఈ క్రమంలోనే పుతిన్ పర్యటన జరగనుండటం గమనార్హం. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి.

## హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు



హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. 2016లో రేవంత్ రెడ్డిపై ఓయూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓయూలో నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ సభ నిర్వహించారంటూ రేవంత్‌పై ఫిర్యాదు చేయగా రేవంత్‌రెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. విచారణ పూర్తి చేసిన పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టేయాలంటూ రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటరకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణ వాయిదా వేసింది.

## ఈ నెల 8న బీసీ గర్జన సభ 14కు వాయిదా

హైదరాబాద్, ఆగష్టు 07 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 8న కరీంనగర్‌లో బీసీ గర్జనకు ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 8న నిర్వహించనున్న బీసీ గర్జన సభకు 14కు వాయిదా వేస్తున్నట్లుగా బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస రావు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో సభను వాయిదా వేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల 14నే మిగతా సభల తేదీలను కూడా ప్రకటిస్తామని తెలిపిన తలసాని తెలిపారు.

## ఎంత పాపం చేశావ్ రేవంత్


మొదటి పేజీ తరువాయి



నిన్నటిదాకా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట పెట్టావు. ఇప్పుడు మహాలక్ష్మి పేరిట మభ్యపెట్టి అక్కచెల్లెళ్ళు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేస్తున్నావు. ఇంతకన్నా దుర్మార్గం మరొకటి ఉంటాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు కనీసం గ్యారంటీ కార్డులో పెట్టిన రూ.2500 మహాలక్ష్మిని హామీని ఇప్పటికైనా నెరవేర్చు అని డిమాండ్ చేశారు. లేకపోతే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసులో మహాలక్ష్మి పథకం కోసం మొదలైన ఘర్షణలు మెత్తం తెలంగాణలోని పల్లెపల్లెకు పాకే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## ఆర్టీసీలో ఉద్యోగాలు పేరుతో మోసం చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి



ఆయన సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైందని, ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందని తెలిపారు. అయితే ఈ నియామకాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అడ్డదారుల్లో ఉద్యోగాలు పొందాలని ట్రై చేసేవారెవరికీ ఉద్యోగాలు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు అడిగేవారి మాటల్ని నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఆర్టీసీలో ఉద్యోగాలిప్పిస్తామని ఎవరైనా సంప్రదిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావడం లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోంది.

## ముస్లింలకు 10శాతం తీసేస్తే...



మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు తీసివేస్తే తాను స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి మాట్లాడుతానని తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీలు అసలు బీసీలు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు బీసీ రిజర్వేషన్లలో ఎట్లా ముడిపెడతారని ఫైర్ అయ్యారు. ఈ విషయంలో రేవంత్ ప్రభుత్వం పునరాలోచన చేయాలని కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ములుగు జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు





ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఎస్టీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లి పాల తో పాటు 6నెలల తరువాత అనుబంధఆహారం పెడుతూ 2సం ల వరకు తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, బిడ్డకు (ఎడం)తల్లికి గర్భం రావడానికి వ్యవధి ఉంటుంది. అలాగే తల్లికి బిడ్డకు అనుబంధం ఉంటుంది. అలాగే బిడ్డ పుట్టగానే టీకా వేయిస్తూ ఏ టైమ్ వేయించాల్సిన వ్యాక్సిన్ ఆ టైమ్ లో తప్పనిసరిగా వేయించాలని వివరించి ర్యాలీ తీయడం జరిగింది. అలాగే 9వ తేదీ రక్షా బంధన్ సందర్భంగా, గురువారం అంగన్వాడీ కేంద్రం లో రక్షా బంధన్ సెలబ్రేషన్ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ ఏ. లక్ష్మీకాంతమ్మ, ఆయా నాజియా, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు,మహిళ సంగ సభ్యులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమానికి హాజరై నివాళి అర్పించిన మాజీ రెడ్ కో చైర్మన్



ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని ప్రగతి కాలనీకి చెందిన ఏలూరి వెంకట నారాయణ రెడ్డి సతీమణి పొట్లాపూర్ మాజీ సర్పంచ్ ఏలూరి సూరమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈరోజు దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, మాజీ సర్పంచ్ కుమిత అంకిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ అధ్యక్షుడు, చెన్న విజయ్, మాజీ ఎంపిటిసిలు, భూక్య మురళి, నూనవత్ మహేష్ నాయక్, గండి కుమార్, వాంకుడోత్ రాందాస్, మహేందర్, గరిగే రఘు, దూడబోయిన శ్రీనివాస్, వాంకుడోత్ బాలు నాయక్, మహేందర్, పోరిక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలి

## ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్





శాయంపేట, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలంలో ఉన్న బీసీ బాలుర హాస్టల్, కేజీబీవీ హాస్టల్ ఎస్సి వెల్ఫేర్ బాలికల హాస్టల్స్ నీ ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు విద్యను అందించాలని అన్నారు విద్యార్థులకు టాయిలెట్స్ బాత్ రూములు కట్టాలని అన్నారు. మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్యను అందించాలని మంద నరేష్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల పక్షాన ఉండాలని అన్నారు హాస్టల్స్ లో నాసిరకం భోజనం పెట్టడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు విద్యార్థులతో మరియు ఉపాధ్యాయుతో మాట్లాడగా కొన్ని సమస్యలు ఉన్నాయని వారు చెప్పడంతో స్థానిక ఏమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఫోన్ చేసి విద్యార్థులకు సమస్యలు ఉన్నాయని తెలియజేయడంతో సానుకూలంగా ఏమ్మెల్యే స్పందించడం జరిగిందనీ త్వరలోనే హాస్టల్స్ నీ సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిస్కరిస్తాను హామీ ఇవ్వడం జరిగిందనీ మంద నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ వంశీ తిరుపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై**

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): భూసమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భూభారతి దరఖాస్తుల విచారణ, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లను ఎన్నెన్ని దరఖాస్తులకు ఎన్ని నోటీసులు ఇచ్చారు, ఎన్ని విచారణ చేశారు,

ఇప్పటివరకు ఎన్నింటిని పరిష్కరించారనే వివరాలను, ఒక్కరోజుకు ఎన్ని పరిష్కరిస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో విచారణ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి రోజు కనీసం పది దరఖాస్తులపై విచారణ చేయించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

**ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్**

హనుమకొండ కుడా ఆఫీస్ సమీపంలోని హనుమకొండ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కరించటానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారుల తో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల నుండి ఆర్డీవో కార్యాలయానికి వచ్చే భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**సమయపాలన పాటించాలి : జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి**



ములుగు జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో వచ్చే కీటక జీనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు జిల్లాలో అమలుతీరును పరిశీలించడానికి జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగును సందర్శించి, మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపారు. హాస్పటలోఉన్న అన్ని వార్డులను పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలతీరుని అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని గ్రూపుల రక్త నిల్వలను నిల్వ ఉంచుకోవాలని, డ్రగ్ స్టోర్ లో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి వర్షాకాల వ్యాధులకు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని, జ్వరం ఉన్న ప్రతి రోగికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, టీ హబ్బులో అన్ని రకాల రక్త పరీక్షలను చేసి వాటి రిపోర్టులను సరి అయిన టైంలో అన్ని హాస్పిటలకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రశేఖర్, హాస్పిటల్ అడిషనల్ డెరైక్టర్ గఫర్ టీ బిహబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పలు కార్యాలయాలు, స్కూల్‌లలో ఆకస్మిక తనిఖీ

**జిల్లా (ఇన్చార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో, తహసిల్దార్, కార్యాలయాలు, ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, రైతులకు సంబంధించి ఎరువుల నాణ్యత, ప్రజలకు సత్వరమైన సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా కార్యకలాపాల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను క్రమం తప్పకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు,

ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల ను తనిఖీ చేసి భూభారతి పైల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల ఫైల్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వారికి సూచించిన ప్రకారం సేవలు అందించాలని ఆదేశించారు,

మండల కేంద్రంలోని కిషన్ నాయక్ అగ్రి మాల్ సీడ్స్, స్టాక్, తనిఖీ చేశారు. రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, మందులు, ఫర్టిలైజర్స్ తదితర స్టాకును అందుబాటులో ఉంచాలని నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ ద్వారా మాత్రమే ఫర్టిలైజర్స్ ను అమ్మకాలు జరపాలని, సూచించారు. జిల్లాలో డిమాండ్ కనుగుణంగా రైతులకు కావలసిన యూరియా, డిఏపి, తదితర ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయని రైతుల వివరాల ద్వారా ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు. నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు విస్తరణ అధికారులు సంబంధిత టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు, కల్తీ ఎరువులు, ఫర్టిలైజర్స్ అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై దృష్టి పెట్టినందున, అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు. పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

**మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం**




మహబూబాబాద్ జిల్లా, ఆగస్ట్ 07 (తీన్మార్ న్యూస్): డాక్టర్ బి. రవి రాథోడ్ (జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి) ఆదేశానుసారం, తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, గవర్నమెంట్ బిఎస్సి నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మరియు యూపీఎస్సీ ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బందితో తల్లిపాల వారోత్సవాలు పాలిచ్చే తల్లులందరికీ, తల్లిపాల ప్రాముఖ్యతను, డాక్టర్ సారంగం వివరిస్తూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం అని అమృతం లాంటివని, ప్రసవం కాగానే తల్లిపాలు పట్టించవలసిందిగా తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యత, మాతృశిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు, తల్లిపాలు ఇవ్వడంలో తల్లుల్ని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు, ఆసుపత్రులలో మాతృశిశు ఆరోగ్య శిబిరాలు %ూఔఔ% మరియు %ూచీవీ%ల ద్వారా ఇంటింటి ప్రచారం తల్లులకు పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ లాంటివి. ఇవి శిశువుని వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తాయి. మాతృతత్వాన్ని కలిగి ఉన్న ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి. ఈ కార్యక్రమంలో బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ లీలా మాట్లాడుతూ, ప్రసవం, గానే తల్లులు, మురిపాలు పట్టించవలసిందిగా తల్లులకు విజ్ఞప్తి చేశారు. బీఎస్సీ నర్సింగ్ స్టూడెంట్స్, రోల్ ప్లే ద్వారా, చాట్ ద్వారా, నాటిక ద్వారా, తల్లులకు, పాలిచ్చే పద్ధతులు, తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ లోకియా హెచ్ఈఓ, యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సిహెచ్ఓ శ్రీనివాస్, యుపిఎస్సి వైద్య సిబ్బంది, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిరప నర్సరీల తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ మరియు చల్లగరిగే గ్రామ శివారులలో అనుమతి పొందిన మిరప నర్సరీలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరం 10 మిరప నర్సరీలకు లైసెన్సులు రెన్యూవల్ చేసినట్లు తెలిపారు. లైసెన్సుదారులు నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించాలని, నర్సరీ నిర్వహణలో రిజిస్టర్లు తప్పనిసరిగా నిత్యము అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా నర్సరీలో సస్యరక్షణ చర్యలు, నారు వయసు, అమ్మకాలు మొదలైన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, మిరప నారును కేవలం 35 నుంచి 40 రోజుల వరకే పెంచాలనీ, అనంతరం వాటి ఉత్పత్తి వివరాలు నమోదు చేయాలనీ ఆయన సూచించారు. నర్సరీ చట్టం ఉల్లంఘిస్తే నర్సరీలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సుతో కూడిన నర్సరీలపై పర్యవేక్షణ మరింతగా బలపరచనుందని తెలిపారు.

# మునగ సాగు ద్వారా ఆదాయవృద్ధికి మోడల్‌గా కొత్తగూడెం జిల్లా

**మైలారం రైతు జమీల్ సక్సెస్ స్టోరీను వివరించిన కలెక్టర్**

**అభినందించిన కేంద్రస్థాయి అధికారులు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో గురువారం నిర్వహించిన "ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ బ్లాక్స్"పై జాతీయ స్థాయి సెమినార్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగుతున్న మునగ (మోరింగా) సాగు గురించి వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణలో అతిపెద్ద జిల్లా కాగా, 50% కంటే ఎక్కువ భాగం అడవులతో కప్పబడినది. సుమారు 37% జనాభా గిరిజన సమాజానికి చెందినది. భౌగోళికంగా కలిపి ఉన్న భూములు, సమృద్ధిగా వర్షపాతం ఉన్నా, సాగు నీరు అందుబాటు తక్కువగా ఉంది. రైతులు ముఖ్యంగా పత్తి, మొక్క జొన్న వంటి పంటలు సాగు చేస్తూ తక్కువ ఆదాయం పొందుతున్నారు. పత్తిలో ఎకరాకు సగటున రూ.15,000 మరియు మక్కలో రూ.30,000 మాత్రమే లాభం వస్తోంది. ఈ నేపథ్యంలో రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మునగ సాగును ప్రోత్సహించడం ప్రారంభించింది. టీఎన్ఏయూ (కోయంబత్తూర్) మరియు స్థానిక వ్యవసాయ కళాశాల (అశ్వారావుపేట) నిపుణులతో సంప్రదించి, కర పత్రాల (పాంప్లేట్స్) ద్వారా రైతులకు సమాచారం అందించేయడంతో ఎన్ఆర్ఈజీఎస్ వంటి పథకాల సహాయంతో చిన్న, సన్నకారు రైతులు ఖర్చు లేకుండానే మునగ సాగు ప్రారంభించగలుగుతున్నారు.

**మునగ సాగు ఆదాయ విశ్లేషన**

ఒక ఎకరాలో సుమారు 1000 మొక్కలు ఉంటాయి. కనీసం ఒక్కో మొక్కకు 100 కాయలు వచ్చినా, వాటిని రూ.2 ధరకు విక్రయిస్తే రూ.2 లక్షల ఆదాయం పొందవచ్చు. ఆకుల విక్రయంతో అదనంగా రూ.20,000 లాభం వస్తోంది. ఈ ఆదాయంతో రైతులు కూరగాయల సాగు, నాటు కోడి పెంపకం, చేపల చెరువులు వంటి అనుబంధ కార్యకలాపాలను చేపడుతూ ఏకీకృత వ్యవసాయ విధానానికి మారుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 415 ఎకరాల్లో మునగ సాగు ప్రారంభమైందని, ఇందులో 100 ఎకరాల్లో మునగను ప్రధాన పంటగా, 300 ఎకరాల్లో అంతర పంటగా సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన రైతు జమీల్ కథను కలెక్టర్ ఉదాహరణగా వివరించారు: "మునగ ఆకులతో కోళ్లకు మేత వేసి అదనపు ఆదాయం పొందారు. ప్రస్తుతం ఆయన క్వయిల్ (కౌంజు పిట్టలు) యూనిట్ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు" అని పేర్కొన్నారు. ఈ ప్రాక్టీస్‌లో ప్రధానంగా రైతుల అనుమానాలను తొలగించి, భయాలను నివారించడం, గ్రామీణ స్థాయిలో విజేతల అనుభవాలు పంచుకోవడం వంటి అంశాలు, రైతులను ప్రయోగాత్మకంగా ముందడుగు వేయించేలా చేశాయని కలెక్టర్ వివరించారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న కేంద్ర స్థాయి అధికారులు మరియు ఇతర జిల్లాల కలెక్టర్‌లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్న మునగ సాగు కార్యక్రమాన్ని అభినందించారు.



## పైడిపల్లి రెండు పడక గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వరంగల్ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వరంగల్ పట్టణంలోని 3వ డివిజన్ పైడిపల్లిలో రెండు పడక గదుల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలనీ అన్నారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును కలెక్టర్ పరిశీలించి, ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రినరిని పెంచుటకు బల్దియా ఉద్యానవనాల అధికారినకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజెందర్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, తహశీల్దార్ ఇక్బాల్ ఉన్నారు.



## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్



వరంగల్ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ఇల్లందు పట్టణంలోని మి -సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు , తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (%ు+యూ%) జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమికంగా మి-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేసారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు ు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎందుకు ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? అని అడిగి తెలుసుకుని, తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మి-సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటనలో భాగంగా కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించబడుతున్నాయా లేదానేది కూడా తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు



సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా మి-సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి అని తెలిపారు.

## ఐటీఐలో ప్రవేశానికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఐటీఐ ప్రవేశాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు గడువు 28.08.2025 వరకు ఉందని, దరఖాస్తు కోసం వెబ్‌సైట్: https://iti.telangana.gov.in ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రతి రోజు ఐటీఐ పని వేళ్లలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం వంటి గంట వరకు అభ్యర్థులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని, ఆధార్, విద్యార్థి ఫోటో, సర్టిఫికెట్లు, టీసీ, 10వ తరగతి మెమోలు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థులు అవసరమైన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయకపోతే అడ్మిషన్ నిలుపుదలవుతుందన్నారు. ఫోన్ నంబర్ ఐడి, కౌన్సిలింగ్ కోడ్ తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అవసరమైన సమాచారం కోసం 8500456034 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపల్ జుమ్లానాయక్, ఉపాది కల్పన అధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధం

**రాష్ట్ర మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 36 కేసులను పరిష్కరించిన సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి



జనగామ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లాలో పర్యటించిన సమాచార కమిషనర్ సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేసుకున్న వాటిని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జనగామ ఆర్డీఓ గోపిరామ్ ఆధ్వర్యంలో సమగ్రంగా పరిశీలించి వివిధ శాఖలకు చెందిన పెండింగ్ లో ఉన్న 36 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి రాణాప్రతాప్, బి.సి.అభివృద్ధి అధికారి రవీందర్, ఎస్సి అభివృద్ధి అధికారి విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి.మాధవిలత లు లైజన్ అధికారులుగా వ్యవహరించగా ఆయా విభాగాలకు చెందిన పౌర సమాచార అధికారులు, పిటిషన్ దారులు సహకరించగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారమయ్యాయి.

## చేనేత వస్త్రాలను ధరిస్తూ ప్రాధాన్యత ను చాటుదాం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**




జనగామ జిల్లా, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 7 న మనం జాతీయ చేనేత దినోత్సవం ని జరుపుకుంటామని, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, ఈ రోజు భారతీయ చేనేత పరిశ్రమలో పని చేస్తున్న లక్షలాది కార్మికుల కృషికి, నైపుణ్యానికి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు. భారతదేశపు చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ, స్వావలంభనకు మార్గం వేసే ఈ రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనమందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేతను ప్రోత్సహించాల న్నారు నేతన్నల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి లెక్కలు సరిచేస్తాం

**రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్**

**కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు**

**మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారు**

**పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం**

**తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్ 7 :** రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

## ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

**బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జన్నార్ హెచ్చరిక**

**హైదరాబాద్ :** టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడ నుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.

## నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్ :** నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందని అతడిని ప్రశ్నించినప్పుడు అబ్బాస్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చానని నిందితుడు చెప్పాడు. అతడు ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటికి వెళ్తే 850 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు అతడిని కూడా అరెస్టు చేసి విచారించారు. రెండో నిందితుడిని ఆరా తీయగా.. నడిమింటి మమత అనే మహిళ ఇంట్లో 10.693 కిలోల గంజాయి పట్టు-బడింది. వీటి విలువ రూ.6లక్షలు ఉంటు-ందని పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు.

## చెట్టును ఢీకొన్న కారు.. ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

**మెదక్,ఆగస్ట్ 7 :** మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదంజరిగింది. ఇందులో ఇద్దరు దుర్మరణం చెందారు. కారు చెట్టుకు ఢీకొనడంతో వీరు ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం వద్ద నర్సాపూర్ - తూప్రాన్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శివ్వంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి (70), నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ ఉప్పలపు ఆంజనేయులు (35) శివంపేట నుంచి నర్సాపూర్‌కు వెళ్తుండగా నర్సాపూర్-తూప్రాన్ 161 జాతీయ రహదారిపై శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి చెట్టు-ను ఢీకొంది. సీటు- బెల్టు పెట్టు-కోకపోవడం, ఎయిర్ బెలూన్ తెరుచుకోకపోవడంతో బాలమణి, ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు తరలించినట్లు- ఎస్సై తెలిపారు.

## శిబూసోరేన్ అంత్యక్రియల్లో రాహుల్, ఖర్గే

**అందుకే జంతర్‌మంతర్ ధర్నాకు రాలేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణ**



**న్యూఢిల్లీ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన అంశంపై చీట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు-తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఎలబిసి పనులు పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే... దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తుట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని... . కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

## రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ కిడ్నాప్

**మహిళను బంధించి తీసుకెల్తుండగా రోడ్డు ప్రమాదం**

**హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదం ఓ మహిళ కిడ్నాప్ కేసును బట్టబయలు చేసింది. ఆమెను అపహరించి కారులో తీసుకెళ్తుండగా మరో కారును ఢీకొట్టారు. కేసు వివరాలను శంషాబాద్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్‌గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను ఒక వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంటనే వెంకటేష్,సాయితో కలిసి ఎర్టిగా కారులో ఆ ఆసుపత్రి గేటు- వద్దకు వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఫలితంగా పద్మజ తలపై, శరీరంలోని ఇతర భాగాలపై గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్ పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని మెరుగైన చికిత్స కోసం శంషాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేయడానికి ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి వెంబడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?



**హైదరాబాద్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**న్యూఢిల్లీ :** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

**కాంగ్రెస్ నేతలపై వాటర్ బాటిల్ విసిరిన కోవా లక్ష్మి**

**ఆసిఫాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసు-రుతూ రెచ్చిపోయారు కోవా లక్ష్మి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

# రోజూ పచ్చి కొబ్బరిని తింటే ఎన్నో లాభాలు..

## తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..



పచ్చి కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో ఉదయం టిఫిన్‌లోకి చట్నీ చేస్తారు. కూరల్లోనూ పచ్చి కొబ్బరి వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చి కొబ్బరిలో ఉంటాయి. పచ్చి కొబ్బరిని తింటే పలు వ్యాధులు నయం కూడా అవుతాయని అంటున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో మాంగనీస్, కాపర్, సెలీనియం, ఐరన్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.

**ఎముకల ఆరోగ్యానికి..**

పచ్చి కొబ్బరిలో ఉండే మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు, ప్రోటీన్లను జీర్ణం చేయడంలో శరీరానికి సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. వీటిని లివర్ నేరుగా గ్రహిస్తుంది. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శారీరక శ్రమ చేసే వారికి, వ్యాయామం చేసేవారికి శక్తి వెంటనే లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ ఉత్సాహంగా పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ కొబ్బరిని తింటే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది.


**జీర్ణ వ్యవస్థకు..**

పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో మోనో లారిన్ అనే సమ్మేళనంగా మారుతుంది. మోనో లారిన్ యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ కొబ్బరిలో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు థర్మో జెనెసిస్ అనే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చయి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పచ్చి కొబ్బరిని రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# మందులు తీసుకున్న తర్వాత ఈ ఆహారాలు అస్సలు తినకండి..!



అనారోగ్యానికి గురైనప్పుడు మందులు తీసుకోవడం సర్వసాధారణం. కానీ, కొన్నిసార్లు మందులు దుష్ప్రభావాలకు కారణమవుతాయి. అంతే కాదు, వాటిని సరిగ్గా తీసుకోకపోతే అవి సహాయం చేయడానికి బదులుగా హాని కలిగిస్తాయి. దీనికి కారణం వాటితో తీసుకునే ఆహారం. అంటే, మందులు తీసుకున్న తర్వాత తీసుకునే ఆహారాలు వాటితో చర్య జరపవచ్చు . కాబట్టి, మందులు తీసుకునేటప్పుడు లేదా తీసుకున్న తర్వాత ఏ రకమైన ఆహారాన్ని తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..

**ద్రాక్ష రసం లేదా క్రాన్బెర్రీ రసం**

చాలా సందర్భాలలో, మనం తీసుకునే ఆహారం ఔషధాన్ని ప్రభావితం చేస్తుంది. ఎందుకంటే కొంతమంది పండ్ల రసం, పాలు లేదా మజ్జిగతో మందులు తీసుకుంటారు. అయితే, ఇది సరైన పద్ధతి కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, దుష్ప్రభావాలు సంభవించవచ్చని అంటున్నారు. అదేవిధంగా, ద్రాక్ష రసం లేదా రసాలను ఏ రకమైన మందులతోనూ తీసుకోకూడదు.

నిపుణుల ప్రకారం, ద్రాక్ష రసం వంటివి ఔషధాన్ని ప్రభావితం చేస్తాయి. అంతే కాదు, ద్రాక్ష రసం రక్తపోటును ప్రభావితం చేస్తుంది. అదనంగా, ఇది కడుపు నొప్పి, వాంతులు, చెమట, తలనొప్పి, హృదయ స్పందన రేటు పెరగడం వంటి సమస్యలను కలిగిస్తుంది. క్రాన్బెర్రీ రసం మందులు తీసుకునేవారికి, ముఖ్యంగా వృద్ధులకు కూడా మంచిది కాదు. కాబట్టి, టాబ్లెట్స్ వేసుకున్నప్పుడు వీటిని తీసుకోకపోవడం మంచిది.

**బ్రోకలీ, పాలకూర**

మందులు వాడుతున్న వారు బ్రోకలీ, పాలకూర వంటి ఆహారాలను తీసుకోకూడదు. ఎందుకంటే ఈ ఆహారాలలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఫలితంగా, వీటిని తీసుకున్నప్పుడు మందుల ప్రభావం తగ్గుతుంది. అంతేకాకుండా, విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో సహాయపడుతుంది. అటువంటి సందర్భాలలో, పెద్ద మొత్తంలో విటమిన్ కె తీసుకోవడం వల్ల రక్తం పలుచబడే మందుల ప్రభావం తగ్గుతుంది.

**చీజ్, రెడ్ వైన్, అరటిపండు**

చీజ్, రెడ్ వైన్, బాగా పండిన అరటిపండ్లు మందులు తీసుకునేటప్పుడు లేదా తీసుకున్న తర్వాత తినకూడదు. ఎందుకంటే వాటిలో అధిక స్థాయిలో టైరమైన్ ఉంటుంది. ఇది రక్తపోటు పెరుగుదలకు కారణమవుతుంది. ఫలితంగా, మందులు పనిచేయవు. అంతే కాదు.. కడుపు నొప్పి, వాంతులు, చెమటలు పట్టడం, తలనొప్పి, హృదయ స్పందన రేటు పెరగడం వంటి సమస్యలకు కూడా దారితీస్తుంది.

**కాఫీ**

కాఫీలో చాలా కెఫిన్ ఉంటుంది. ఇది థియోఫిలిన్ వంటి బ్రోంకోడైలేటర్లతో బలంగా స్పందిస్తుంది. ఇది విశ్రాంతి లేకపోవడం, వాంతులు, తలనొప్పి, చిరాకు వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫలితంగా దుష్ప్రభావాలు వస్తాయి. ఈ రెండూ కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపిస్తాయి. కాఫీని సక్రమంగా తీసుకోని రోగులకు, థియోఫిలిన్ స్థాయిలను పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మందులు తీసుకునేవారు కాఫీని తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

# గోరు చిక్కుడు కాయలను తరచూ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఈ క్రమంలోనే ఎవరి స్థోమత, అభిరుచికి తగినట్లు వారు ఆయా కూరగాయలను కొని తెచ్చి రోజూ వండుకుని తింటుంటారు. అయితే టమాటా వంటి కూరగాయలను మనం ఎక్కువగా తింటాం. కానీ కొన్ని రకాల కూరగాయలను మాత్రం చాలా మంది మరిచిపోతుంటారు. వాస్తవానికి అలాంటి కూరగాయలు మనకు ఆరోగ్య పరంగా ఎంతగానో మేలు చేస్తాయి. అలాంటి కూరగాయల్లో గోరు చిక్కుడు కూడా ఒకటి. గోరు చిక్కుడు కాయలు మనకు సంవత్సరం పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ కాయలతో వేపుడు చేసి తింటే రుచి అదిరిపోతుంది. కొందరు వీటితో కూర చేసుకుని కూడా తింటారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం గోరు చిక్కుడు కాయలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

గోరు చిక్కుడు కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కాయలు జీర్ణ వ్యవ్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గోరు చిక్కుడు కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది షుగర్ తగ్గేందుకు సహాయం చేస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటి వల్ల షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**గుండె పనితీరుకు..**

గోరు చిక్కుడు కాయల్లో ఉండే ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. ఈ కాయల్లో అధికంగా ఉండే పొటాషియం, ఫోలేట్ బీపీని నియంత్రించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయలను తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే గుండె పనితీరు మెరుగు పడుతుంది. గోరు చిక్కుడు కాయల్లో అధికంగా ఉండే ఫైబర్ బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. ఈ కాయల్లో ప్రోటీన్లు ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు తరచూ ఈ కాయలను తింటే మేలు జరుగుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

గోరు చిక్కుడు కాయల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ముఖ్యంగా విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటే మేలు జరుగుతుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గోరు చిక్కుడు కాయలను తింటే వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో అధికంగా ఉండే విటమిన్ కె సైతం ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గర్భిణీలకు ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫోలిక్ యాసిడ్ గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీంతో పిల్లలకు పుట్టిన వెంటనే లోపాలు రాకుండా ఉంటాయి. ఈ కాయల్లో విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తాయి. ఇలా గోరు చిక్కుడు కాయలను తరచూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ మధ్యాహ్నం భోజనం చేశాక ఒక గ్లాస్ మజ్జిగను తాగండి.. ఎందుకంటే..?



ఒకప్పుడు చాలా మంది ఇళ్లలో కచ్చితంగా ఆవులు లేదా గేదెలు ఉండేవి. దీంతో అందరి ఇళ్లలోనూ పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యికి లోటు ఉండేది కాదు. ఆయా ఆహారాలను మన పూర్వీకులు, పెద్దలు అధికంగా తినే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. అయితే ఇప్పుడు చాలా మంది వాటిని తీసుకోవడం లేదు. కనీసం భోజనం చివర్లో పెరుగు లేదా మజ్జిగతో కూడా తినడం లేదు. కానీ ఈ ఆహారాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో లాక్టిక్ యాసిడ్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ భోజనం చేసిన తరువాత కనీసం ఒక పూట అయినా సరే మజ్జిగను తాగాలని పోషకాహార నిపుణులు, ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మజ్జిగను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని, దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..**

మజ్జిగను చక్కని ప్రో బయోటిక్ ఆహారంగా చెబుతారు. అందువల్ల దీన్ని తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను తాగడం వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మజ్జిగ మన శరీరానికి చలువ చేస్తుంది. శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుంది. అందువల్ల జ్వరం వచ్చిన వారు తగ్గితే ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే జీర్ణాశయంలో ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. గుండెల్లో మంట సైతం తగ్గుతుంది.

**మలబద్దకం తగ్గేందుకు..**

మజ్జిగ ప్రో బయోటిక్ ఆహారం కనుక మలబద్దకం ఉన్నవారికి మేలు చేస్తుంది. రోజూ మజ్జిగను సేవిస్తుంటే మలబద్దకం నుంచి బయట పడవచ్చు. మజ్జిగను తాగితే అందులో 90 శాతం నీరు ఉంటుంది కనుక శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. దీంతో శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. మజ్జిగలో ఉండే పొటాషియం, సోడియం ఎలక్ట్రోలైట్స్ గా పనిచేస్తాయి. దీంతో శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు, బరువు నియంత్రణలో ఉండాలని కోరుకునే వారు మజ్జిగను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పాలు, పెరుగు కన్నా కొవ్వు కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక మజ్జిగను తాగితే బరువు పెరుగుతామన్న భయం ఉండదు.

**బరువు తగ్గడం కోసం..**

మజ్జిగను సేవించడం వల్ల అందులో ఉండే ప్రోటీన్లు పొట్ట నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగలో రైబోఫ్లేవిన్ అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు సహాయం చేస్తుంది. శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. మజ్జిగలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను సేవిస్తుంటే అందులో ఉండే పొటాషియం బీపీని తగ్గిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా మజ్జిగను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు

ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది.ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం.కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు





రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే ఫ్రాంఛైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంఛైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంఛైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.

# ఆర్టీఐ-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు

## భారత క్రికెట్ నియంత్రణ మండలికి భారీ ఊరట

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి భారీ ఊరట లభించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇచ్చింది. ఇటీవల బీసీసీఐని ప్రభుత్వ పరిధిలోకి తెస్తూ నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం దేశంలో గుర్తింపు పొందిన ఏ క్రీడా సంఘమైనా ప్రజలకు చెందినదేనని, తమ విధులు, అధికారాలు నిర్వహించే విషయంలో సమాచారా హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 పరిధిలోకి అది వస్తుందని అందులో పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ అభ్యంతరం తెలిపింది.




ఇతర క్రీడా సంఘాల తరహాలో తాము ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదని, బోర్డు ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. చివరకు బోర్డు ఆశించిన ప్రకారం వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం కొత్త బిల్లులో సవరణను జోడించింది. సవరించిన బిల్లు ప్రకారం ప్రభుత్వం నుంచి నిధులు, సాయం పొందే క్రీడా సంఘాలు మాత్రమే ఆర్టీఐ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసింది. తాజా సవరణతో ఆర్టీఐ ద్వారా బీసీసీఐని ప్రశ్నించే అధికారం సామన్య ప్రజలకు లేకుండా పోయింది. 'తాజా స్పోర్ట్స్ బిల్లులో బీసీసీఐ అంశం ఒక సమస్యగా కనిపించింది. ఆర్థిక సహకారం తీసుకోవడం లేదనే కారణం చూపించి ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్‌లో అడ్డుకునే అవకాశం ఉండేది. లేదా ఇదే కారణంతో బీసీసీఐ కోర్టుకెక్కేది కూడా. అందుకే సవరణ చేయాల్సి వచ్చింది.'అని కేంద్ర క్రీడా శాఖ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు.

ఆర్టీఐ నుంచి మినహాయింపు లభించినా.. కొన్ని ఇతర నిబంధనలు బీసీసీఐని ప్రభుత్వం ప్రశ్నించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా మారితే బీసీసీఐ కూడా వెంటనే జాతీయ క్రీడా సమాఖ్యగా కొత్త రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. 2028 నుంచి క్రికెట్ కూడా ఒలింపిక్ క్రీడగా మారనుండటం దీనికి ఒక కారణం.కొత్త బిల్లు ప్రకారం నిధులు పొందకపోయినా.. వ్యవస్థ నడిచేందుకు ఇతర రూపాల్లో సహాయ సహకారాలు తీసుకుంటుంది కాబట్టి జవాబుదారీతనం ఉండాల్సిందే. బీసీసీఐ నేషనల్ స్పోర్ట్స్ ట్రెబ్యునల్ పరిధిలోకి రావడం వల్ల వివాదాలు ఏర్పడితే ఎన్ఎస్‌టీ పరిష్కరిస్తుంది. ట్రెబ్యునల్ తీర్పులను సుప్రీం కోర్టులో మాత్రమే సవాల్ చేయాల్సి ఉంటుంది.

# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

### బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే

వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్టుల్లోనూ టీమిండియా విజయం సాధించింది.ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు."నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు" అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. 'కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా' అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ - ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, ఆ తర్వాత బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.

# సిరాజ్ కోసం పాకిస్తాన్‌లో పెద్ద గొడవ..!

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అత్యధికంగా 23 వికెట్లు తీసిన మహ్మద్ సిరాజ్ విషయంలో పాకిస్తాన్‌లో జరిగిన లైవ్ షో సందర్భంగా గొడవ జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరు మాజీ పాకిస్తాన్ క్రికెటర్లు ఒకరితో ఒకరు గొడవ పడ్డారు. ఓవల్ టెస్ట్ మ్యాచ్‌లో టీం ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన మహ్మద్ సిరాజ్‌ను 8 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ తన్వీర్ అహ్మద్ టెస్ట్ బౌలర్‌గా పరిగణించలేదు. దీనిపై మరో పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఆసిఫ్ ఖాన్ లైవ్ షో సందర్భంగా అతనితో వాగ్వాదానికి దిగాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. పాకిస్తాన్‌లోని పీటీవీ స్పోర్ట్స్‌లో ఓవల్ టెస్ట్ మ్యాచ్ గురించి లైవ్ షో జరుగుతోంది. ఈ షోలో పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ తన్వీర్ అహ్మద్ మాట్లాడుతూ.. ఓవల్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా టీం ఇండియా బౌలర్లు ఒక చోట బౌలింగ్ చేస్తున్నారని, సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని అన్నారు. దీనిపై పాకిస్తాన్ తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతూ, షోకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న ఆసిఫ్ ఖాన్, సిరాజ్‌ను టెస్ట్ బౌలర్‌గా మీరు పరిగణించరని తన్వీర్‌తో అన్నారు. దీనిపై సిరాజ్ ఆ లేబుల్ బౌలర్ కాదని తన్వీర్ అన్నారు. దీనిపై ఆసిఫ్ మీ లేబుల్ ఏమిటి అని అడిగాడు. దీనిపై తన్వీర్ అహ్మద్ కోపంగా స్పందించి నా ప్రమాణం పాకిస్తాన్ అని అన్నాడు. నేను పాకిస్తాన్ తరఫున క్రికెట్ ఆడాను. దీని తర్వాత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆసిఫ్ ను మీ ప్రమాణం ఏమిటి అని అడిగాడు. దీనిపై ఆసిఫ్ నన్ను పక్కన పెట్టండి, నేను 20-22 సంవత్సరాలుగా జర్నలిజం చేస్తున్నాను అని అన్నాడు. దీనిపై నేను క్రికెట్ తో సంబంధం కలిగి ఉన్నప్పటి నుండి అన్నే




ఏళ్లు అయ్యిందని తన్వీర్ అన్నాడు. దీని తర్వాత ఇద్దరి మధ్య చాలా సేపు వాదన కొనసాగింది. దీనికి ముందు కూడా తన్వీర్ అహ్మద్ టీం ఇండియాకు వ్యతిరేకంగా అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్ తరఫున 8 మ్యాచ్‌లు ఆడిన తన్వీర్ అహ్మద్ టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత వివాదాస్పద ప్రకటన చేశాడు. టీం ఇండియా తన ఛాంపియన్స్ ట్రోఫీని చెత్తబుట్టలో పడేయాలని, ఎందుకంటే అది పనికిరాదని ఆయన తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. ఐసిసి చైర్మన్ జై షా భారతదేశానికి అనుకూలంగా పిచ్‌ను సిద్ధం చేశారని ఆరోపించాడు. దీని తర్వాత ఐపిఎల్ 2025 సమయంలో తన్వీర్ అహ్మద్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించాడు.



# గుత్తా జ్వాలపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు

భారత మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తా జ్వాలపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. శభాష్.. గుత్తా జ్వాల అంటూ నెటిజన్లు ఆమె చేసిన పనిని కొనియాడుతున్నారు. కొందరు మహిళలు తమ అందం, పొంకం సడలిపోతుందనే భ్రమతో పిల్లలను కనేందుకే అయిష్టత చూపుతున్న ఈ కాలంలో గుత్తా జ్వాల తనకు ఎక్కువగా ఉన్న 6.7 లీటర్ల పాలను దానం చేసింది. నీలోఫర్‌కు అనుబంధంగా పనిచేసే ఓ మిల్క్ బ్యాంకు ద్వారా ఆమె ఈ దానం చేసింది. నీలోఫర్ పిల్లల ఆసుపత్రికి వచ్చే శిశువులకు ఈ చనుబాలను సదరు బ్యాంకు అందిస్తోంది. అందం పోతుందని సరోగసి ద్వారా పిల్లలను కంటూ ఆయాల చేత పెంచుతున్న సెలెబ్రిటీలు ఉన్న ఈ రోజుల్లో గుత్తా జ్వాలా ఎలాంటి సంకోచాలు మనసులోకి రానివ్వకుండా తన సంతానానికి సరిపోగా మిగిలే పాలను లీటర్ల కొద్దీ దానం చేయడం గొప్ప విషయమని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఎంతో మంది సెలబ్రిటీలకు ఆమె స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు. ఆమె చేసిన పని చనుబాల దానంపై ఉన్న అపోహల్ని కూడా దూరం చేస్తోందని మెచ్చుకుంటున్నారు. నవజాత శిశువులకు చనుబాలు చాలా ముఖ్యమని, గుత్తా జ్వాల తరహాలో మిగతా సెలబ్రిటీలు కూడా ముందుకు వచ్చి మహిళలందరికి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. తమిళ హీరో విష్ణు విశాల్‌ను గుత్తా జ్వాలా ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ఏప్రిల్‌లో వారికి పాప పుట్టింది. విష్ణు విశాల్ సోదరి సంగీత్ వేడుకలో తొలిసారి జ్వాల గుత్తాను కలిశాడు. అప్పుడు వీరి మధ్య చిగురించిన స్నేహం ఆ తరవాత ప్రేమగా మారింది. జ్వాల గుత్తా ఫుల్ ఫామ్‌లో ఉన్న సమయంలోనే సహచర ఆటగాడు చేతన్ ఆనంద్‌తో ప్రేమలో పడ్డారు. చాలా కాలం పాటు ప్రేమాయణం సాగించిన తర్వాత వీళ్లిద్దరూ 2005లో వివాహం చేసుకున్నారు. ఆరేళ్ల వైవాహిక జీవితం తర్వాత 2011లో విడిపోయారు. ఇక అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే జీవనం సాగిస్తున్నారు. మరోవైపు కాస్ట్యూమ్ డిజైనర్ రజనీ నటరాజ్‌తో 2011లో విష్ణు విశాల్ పెళ్లి జరిగింది. కొన్ని కారణాల వల్ల 2018లో వీరు విడాకులు తీసుకున్నారు. వారికి ఆర్యన్ అనే నాలుగేళ్ల కుమారుడున్నాడు.

# టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్



యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి టెస్ట్‌లోనే అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. జురెల్ ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో 36.42 సగటుతో 255 పరుగులు చేశాడు. ఇందులో 1 హాఫ్ సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో వికెట్ కీపర్‌గా అతను 9 క్యాచ్‌లు, 2 స్టంపింగ్‌లు ఉన్నాయి.



# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

## నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గోనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గోనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.



## విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.





## ఆ రెండు పాత్రల ప్రభావం కెరీర్ పై ప్రభావం చూపించాయి

ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో రష్మిక మంధన్నా టాప్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది. ఆమె నటించిన పుష్ప ఫ్రాంచైజీ సినిమాలు, యానిమల్, ఛావా ఇలా తెలుగు, హిందీ భాషల్లో భారీ విజయం సాధించాయి. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లు సాధించడమే కాకుండా ఈ సినిమాల్లో ఆమె పాత్రకు ప్రశంసలు దక్కాయి. ఇలా ఇండస్ట్రీకి వచ్చిన కొన్నేళ్లలోనే పలు పాత్రల్లో నటించి అభిమానులను సొంతం చేసుకుంది. అయితే తాజాగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఇందులో తాను చేసిన పాత్రల్లో తన కెరీర్ పై ప్రభావం చూపిన క్యారెక్టర్ల గురించి మాట్లాడింది. తన కెరీర్ పై పుష్ప సినిమాలోని శ్రీవల్లి, ఛావా చిత్రంలోని మహారాణి యేసుబాయి పాత్రల ప్రభావం ఉందని చెప్పింది. ఈ రెండు పాత్రలు తన జీవితాన్ని మార్చేసిన క్యారెక్టర్స్ అని చెప్పింది. ఓ నటిగా తనపై వాటి ప్రభావం ఉందని తెలిపింది. అలాగే ఈ పాత్రలకు లభించిన ఆదరణ కారణంగా ఓ నటిగా తనపై తనకు పూర్తి నమ్మకం వచ్చిందని పేర్కొంది. పుష్ప సినిమాతో పాన్‌ఇండియా స్టార్ గా మారిన రష్మిక ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోవాల్సిన రాలేదు. అయితే అదే సమయంలో బాలీవుడ్ లోన పలు సినిమాలు ఆడని టైమ్ లో ... రణబీర్ కపూర్ తో కలిసి చేసిన యానిమల్ మాత్రం హిందీలో మరో లైఫ్ ఇచ్చింది. ఈ సినిమా ఆమెను బాలావుడ్ లోనూ స్పెషల్ గ మార్చింది.

## శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

### హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.

## సినీ కార్మికుల సమ్మె.. చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుటుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463